## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఈనెల 13న (సోమవారం) రోజున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించలేకపోతున్నామని,ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

**షాబాద్, మార్చి 11, ప్రభాతవార్త :**
ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని షాబాద్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపారు. శనివారం షాబాద్‌లో ధ్యానహిత హై స్కూల్‌లో ట్రాఫిక్ రూల్, మహిళల భద్రతల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నడిపించేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కార్లు నడిపించే వాహనదారులు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని నడపాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపించడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్,మహిళల భద్రతపై విద్యార్థులకు క్షుప్తంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## హర్డెల్స్‌లో ప్రణతి లాలిత్యకు బంగారు పతకం

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ప్రణతి లాలిత్య హర్డెల్స్‌లో బంగారు పతకం సాధించింది. కర్నాటకలోని ఉడిపిలో ఈనెల 10 నుంచి 12 వరకు కర్నాటక అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ యూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2023లో ఆమె తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించారు. బాలికల అండర్-18 విభాగంలో 100 మీటర్ల హర్డెల్స్ పోటీలో ఆమె 14:71 సమయంలోనే తన లక్ష్యాన్ని చేదించింది. ఈసందర్భంగా హర్డెల్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రణతి లాలిత్యకు నిర్వహకులు బంగారు పతకాన్ని అందజేసి అభినందించారు. ఎదులాబాద్‌కు చెందిన ఎర్రోళ్ల మురళీకృష్ణ కూతరు ప్రణతి లాలిత్య జాతీయస్థాయి పోటీలో బంగారు పతకాన్ని పొందడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హకీంపేట్‌లోని క్రీడాపాఠశాలలో చదువుకున్న ఆమె జాతీయస్థాయిల్లో గుర్తింపు పొందడాన్ని వారు అభినందించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు

**-13న పోలింగ్..నేడు కేంద్రాలకు సామాగ్రి తరలింపునకు చర్యలు**

**-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఓటు హక్కును వినియోగించుకోనున్న 6,536మంది ఓటర్లు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 11, ప్రభాతవార్త**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు (పోలింగ్) ఈ నెల 13వ తేదీన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో జరుగుతున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వాహణ కోసం మేడ్చల్ జిల్లాలో 14పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. సోమవారం ఎన్నికలు జరుగుతున్నందున ఆదివారం జిల్లా కలెక్టరేట్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని ఎన్నికల అధికారులు,సిబ్బంది ద్వారా తరలించటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో ఏర్పాట్లకు సిద్ధం చేస్తున్నారు. కీసర డివిజన్ పరిధిలో 8పోలింగ్ కేంద్రాలు, మల్కాజ్‌గిరి డివిజన్ పరిధిలో 6పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల పోలింగ్ నిర్వాహణకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల అధికారులను, సిబ్బందిని నియమించి తగు శిక్షణ ఇచ్చి ఎన్నికలు సజావుగా జరిగేలా తగు ఏర్పాట్లు చేసింది. ఈ జిల్లాలో మొత్తం ఓటర్లు 6,536మంది ఓటర్లు ఉండగ వీరిలో పురుషులు 3,038మంది, మహిళలు 3,498 మంది ఓటర్లుగా ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగ సజావుగా జరిగేలా అధికార యంత్రాంగం అంతా ముందస్తు ఏర్పాట్లు చేసింది.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ ముందంజ : మంత్రి మల్లారెడ్డి

**కీసర, మార్చి11, ప్రభాతవార్తః**
మహిళల అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ముందు వరుసలో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రమైన కీసరలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం అత్యధికంగా సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు.ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని,మహిళా శక్తి దేశానికే ఎంతో అవసరమని అన్నారు.ఇంట్లో పనుల నుంచి మొదలుకుని నింగి వరకు అన్ని రంగాల్లో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విదంగా మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ పేదింటికి పద్ద కొడుకుగా,పెద్దన్నగా నిలిచారని అన్నారు. సమాజంలో మహిళలు చైతన్య వంతులు కావాలన్నారు.సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు చైతన్య వంతులై అన్ని రంగాల్లో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,మల్లారెడ్డి హెల్త్ సీటటీ డైరెక్టర్ ప్రీతిరెడ్డి,సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్,గరుగుల ఆండాలు మల్లేష్,మోర విమల నాగరాజు,ఎంపిటిసి పండుగ కవిత శశికాంత్,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.


కీసరలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

### బండి సంజయ్ కాదు... మెంటల్ సంజయ్ : మంత్రి మల్లారెడ్డి

రాష్ట్ర బిజేపి అధ్యక్షులు బండి సంజయ్ కాదు... మెంటల్ సంజయ్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఎద్దేవా చేశారు.కీసరలో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ అసభ్యకరంగా మాట్లాడటం సరికాదన్నారు. మహిళా అని కూడా చూడకుండ మాట్లాడటం సరికాదన్నారు.ఇలాగే మాట్లాడితే బీఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్‌ని చీపురు కట్టలతో తరిమి తరిమి కొడతారన్నారు.ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ స్కాంలో విషయంలో సంబంధం లేకపోయినా కావాలని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.సీఎం కూతురు అని కూడా చూడకుండా జైలుకు పంపడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎవరికి భయపడదని దేనికైనా పోరడానికి సిద్ధంగా ఉందన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఆర్డివోలు,నోడల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు,సెక్టోరియల్ ఆఫీసర్లతో ఎన్నికల ఏర్పాట్లపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ ఒసదర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని,పోలింగ్ సిబ్బంది అందరూ ఆదివారం సకాలంలో హాజరు కావాలన్నారు.పోలింగ్ మెటీరియల్ తీసుకొని తమ తమ పోలింగ్ కేంద్రాలను సకాలంలో చేరుకోవాలని సూచించారు.పోలింగ్ సిబ్బందికి పోలింగ్ కేంద్రాలలో అవసరమైన తాగునీరు,లైటింగ్,ఫ్యాన్లు,ఫర్నిచర్,మరుగుదొడ్లు,భోజన సదుపాయాలన్ని ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో మొత్తం 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తదితర ఏర్పాటు కూడా పూర్తి చేసినట్లు తెలియజే శారు.ఎన్నికల సిబ్బంది అందరూ పూర్తి బాధ్యతతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

## అన్నారంలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


అన్నారంలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,మార్చి 11ప్రభాతవార్త**
మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరిశీలించారు.గ్రామంలో ఉపాధిహామీ ద్వారా మంజూరైన రూ.10లక్షల నిధులతో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.శనివారం గ్రామంలో పర్యటించినచ ఎమ్మెల్యే గ్రామ సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.నాణ్యతా ప్రమాణాలతో పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అలాగే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిస్కారానికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ టి.అనిత పకీరప్ప,మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్,పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్,మున్నూర్ నారాయణ,పట్నం నర్సిములు,ఆశప్ప,శ్రీను,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**-12 రోజులు పెద్ద జాతర**

**-బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**-తాగు నీటికి ప్రత్యేక చర్యలు : ఆలయ ఇఓ సుధాకర్**

**కుల్కచర్ల మార్చి11,ప్రభాతవార్త :**
నేటి నుండి ఉగాది వరకు కొనసాగే పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి.ప్రతి ఏటా రెండుసార్లు వచ్చే పాంబండ బ్రహ్మోత్సవాలకు ఉగాది రోజు వచ్చే జాతరకు ప్రత్యేక విశిష్టత కలిగి ఉంది.వికారాబాద్ జిల్లా పిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండల పరిదిలోని దండవెల్కిచర్ల గ్రామ సమీపంలో కొలువై ఉన్న పాంబండ శ్రీ రామలింగేవ్వర స్వామి దేవాలయం మహిమాన్విత క్షేత్రంగా ఏకవిలా పర్వతంగా ప్రసిద్ధి గాచింది,మండల పరిదిలోని ఆయా గ్రామాల ప్రజలకు కోర్కెలు తీర్చే స్వామిగా భక్తుల అచంచల విశ్వాసం.రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి 22వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఇవొ సుదాకర్,చైర్మన్ రాములు తెలిపారు.ప్రతి సంవత్సరం ఉగాదికి 12 రోజులపాటు నిర్వహించే రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొని స్వామి వారినిదర్శించుకుంటున్నారు.ప్రతి సంవత్సరం 2 పర్యాయాలు ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.శ్రావణమాసం చివరి సోమవారం మూడు రోజులు ఉగాదికి ముందు 12 రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు.కుల్కచర్ల గ్రామం నుంచి పాంబండ దేవాలయానికి 2 కిలొమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది.

**ఆలయ విశిష్టత**
బండవెల్కిచర్ల సమీపంలో ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి ఘనసీయమైన చరిత్ర ఉంది.సుమారు.కిలోమీటరు వరకు కుల్కచర్ల నుండి పాంబండ వరకు రాతి బండ ఉంది.ఈ బండ పాముల వంకరలు తిరిగి ఉంది.దేవాలయం వెనుక భాగం పాము నాలుకలా కనిపిస్తుంది.గతంలో పాము బండ మద్యలో నుండి వెళ్లడం వల్ల బండ రెండుగా చీలిపోయింది అని పలుపురు పేర్కొంటున్నారు.పాము రాతిగా మారిందని అందువల్ల ఈ బండకు పాము బండ అని కాలక్రమేణా పాంబండగా రూపాంతరం చెందిందని పురాణాలు చెబుతున్నాయు,ఈ బండను పాంబండ ఏకశిలా పర్వతంగా కూడా ప్రస్థుతం పిలుస్తున్నారు.త్రేతాయుగంలో సీతను ఎత్తుకెళ్లిన రావణుడిని సంవరించిన రాముడు హత్య పాప విమోచనం కోసం కోటి లింగాలను స్థాపించాలని బ్రహ్మర్షులు శ్రీరామునికి సూచిస్తారు.దీంతో రాముడు కోటి లిగాలను స్థాపించడానికి పూనుకుని అందులో బాగంగానే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పాంబండ పైన రాముడు స్వయంగా లిగాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించినట్టు పురాణాలు చెబుతున్నాయి.రాముడు పాంబండపై కొన్నాళ్లు గడిపాడని నిత్యం శివుడికి పూజ చేసే రాముడు లింగమూర్తిని స్వయంగా ప్రతిష్టించి పూజలు చేసేవాడని పురాణాలు చెబుతున్నాయి.బండ వెనుక బాగంలో పుట్టులింగం గుడి ఉండగా ఈ పుట్టులింగం ప్రతి ఏడాది కొంచెం కొంచెం పెరుగుతుందని భక్తుల విశ్వాసం ఆలయం ప్రక్కనే బ్రమరాంబదేవి ఆంజనేయ స్వామి ఆలయాలు ఉన్నాయి.ఆలయం ముందు బాగంలో నవగ్రహాలను ప్రతిష్టించారు.శకటోత్సవం,రథోత్సవం అగ్ని గుండాలు వివిద రకాల సేవలు స్వామి వారికి వైభవంగా జరుపుతారు.గతంలో సిద్ది రామప్ప అనే ముని అక్కడే తపస్సు చేసి అక్కడే సమాది అయ్యారని పెద్దలు చుబుతారు.ఆయన సమాది కూడా ఆలయం ప్రక్కనే ఉంది.ప్రతి పౌర్ణమికి అన్నదారం చేస్తారు.పాంబండపై ఉన్న గుండానికి చాలా విశిష్టత ఉంది. శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగానికి అభిషేకం చేయడానికి నీటికోసం బండపై బాణాన్ని సందించి ఆ నీటితో అభిషేకించేవాడని ఇందులో నీరు ఏకాలంలో నైనా నిండుగా ఉంటుంది.చుట్టుప్రక్కల గ్రామాలవారు.డుండం నీటిని తమ పొలాల్లో చల్లుకుంటారు.పరిగి నుండి మహబూబ్‌నగర్ వెళ్లే బస్సులు,కోస్గి నుండి కుల్కచర్ల మోదుగా షాద్‌నగర్ వెళ్లే బస్సులు, ప్రయివేటు వాహనాల్లో బ్రహ్మోత్సవాలకు భక్తులు చేరుకోవచ్చు.కార్యక్రమ వివరాలు 12వ తేదీన అర్చకుల వేద మంత్రాల నడుమ ఊరినుండి పాంబండ దేవాలయానికి స్వామివారి రాక.13న సోమవారం రుద్రహోమం, సాయంత్రం పట్లకిసేవ.14న మంగళవారం వకటోత్సవం,బండ్లు తిరుగుట. సాయంత్రం పల్లకిసేవ హరతి,16న గురువారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం,రాత్రికి రథోత్సవం.17న వుక్రవారం నంది స్థాపన మహోత్సవం మరియు లింగ స్థాపన మహోత్సవం.20న సోమవారం రాత్రికి అగ్నిగుండాల నిరంతర భజనలు జంగిరెడ్డి జానపద గాయకుల బృందం వారిచే భక్తి పాటలు సంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించబడును.21న మంగళవారం సర్వదర్శనం.22న గుదవారం ఉగాది నేతన సంవత్సరాది స్వామి వారిని ఊరేగింపుతో గ్రామానికి తీసుకుని పోవుట తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ఇవో సుదాకర్ వెల్లడించారు.


పాంబండ దేవస్థానం...

**భక్తులకు సూచనలు**
స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఇవొ సుదాకర్ ఆలయ కమిటి చైర్మన్ జి.రాములు తెలిపారు.ఈ సంవత్సరం భక్తులు అదిక సంఖ్యలో వస్తారని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.వేసవికాలం కావడంతో తాగునీటికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు మిని వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశామని తెలిపారు.ఆలయంలో ప్రభుత్వ నిధులతో సిసి రోడ్లు వసతి గృహాలు,కళ్యాణ మంటపం అభివృద్ది పనులను చేయండం జరుగుతుందని మరింత అభివృద్ధి పనులు చేయడానికి భక్తులు ధన,వస్తు,రూపేణా విరాళాలు ఇచ్చి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని అన్నారు.


శుద్ధ కోనేరు..

## ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి రద్దు

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11, (ప్రభాతవార్త) :**
మహబూబ్‌నగర్ -రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి వచ్చే సోమవారం నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన ప్రజావాణి కార్యక్రమాన్ని యధాతథంగా కొనసాగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈవిషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనలు, ఆందోళనలు

**- బండి సంజయ్‌ను వెంటనే అరెస్టు చేయాలని పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11, (ప్రభాతవార్త) :**
లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు విచారిస్తున్న సమయంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యాలు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, మండలాల కేంద్రాలల్లో , భారీగా ర్యాలీలు, నిరసనలు, ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయకుండా ముద్దు పెట్టుకుంటారా అని వ్యాఖ్యానించడంతో తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కూడా బీఆర్ఎస్ శ్రేణులు బండి సంజయ్ వ్యాఖ్యాలను నిరసిస్తూ ఆయనను తక్షణమే బేషరత్తుగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని జిల్లాలోని పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు ఆయా పోలీస్‌స్టేషన్లకు ర్యాలీగా తరలి వెళ్లి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశారు. వెంటనే బండి సంజయ్ పై చర్యలు చేపట్టకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మునుమ్ముందు బీజేపీ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ నేతలు ఘాటుగా విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో శనివారం సాయంత్రం 7.30 గంటల సమయంలో బీఆర్ఎస్ నేతలు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ సునితా హజ్యానాయక్, మండల బీఆర్ఎస్ నాయకులు ఆంబోతు రాజునాయక్, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల నేతలు గోపాల్‌నాయక్, జమీర్, ఎం.నవీన్, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, యువజన నాయకులు శ్రీనివాస్, కర్నాటి మనోహర్, డైరెక్టర్లు ప్రభాకర్, ఆదీల్ తదితరులు పాల్గొన్నారు.


బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు

**కొడంగల్,మార్చి 11ప్రభాతవార్త**
ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 12,13 తేదిల్లో రెండు రోజుల పాటు మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై రవిగౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఈనెల 13న జరుగనున్న ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలో రెండు రోజుల పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు మండల ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

## నేడు అంబేద్కర్‌కు 100వ వారం నిత్యపూలమాల

### -ఘట్‌కేసర్‌కు మంత్రి మల్లారెడ్డి, ప్రముఖుల రాక

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో ఆదివారం అంబేద్కర్‌కు 100వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఐసిసిఐ నెక్ట్స్ జెన్-పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ తెలిపారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గత 99 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు అంబేద్కర్‌కు 100వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి శివారెడ్డిగూడలోని ఎస్‌విఎస్ ఫంక్షన్‌హాలు వరకు ర్యాలీ నిర్వహిస్తామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, గౌరవ అతిథులుగా పీబీఐ వ్యవస్థాపకులు-డిఐసిసిఐ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ నర్రా రవికుమార్, మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, టిఎస్ ఎంఎస్ఐడిసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టిఎస్ఎస్‌జిడిసిఎఫ్ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్‌ల ద్వారా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## పేదలకు సిఎంఆర్ఎఫ్ వరం



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మార్చి11,ప్రభాతవార్త :**
నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ పథకం వరంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఎం దేవమ్మకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 11వేల రూపాయల చెక్కును శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి సర్పంచ్ చంద్రయ్య, వార్డు సభ్యుడు యాదయ్య, రైతు కమిటీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, మస్క వెంకటయ్య, బంధులాల్, శరత్, కుమార్ గౌడ్, బాలయ్య, దస్తగిరి, రాజు, రవి, బాల చెన్నయ్య, సాయి, శ్రీశైలం ,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**తలకొండపల్లి మార్చి11,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కృష్ణయ్య, ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సుభాష్ రమేష్ నాయక్, చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ , ఉపాధ్యక్షుడు మల్లయ్య, మాజీ ఎంపిటిసి యాదయ్య, తలకొండపల్లి డాక్టర్లు శంకర్, కార్గిల్ కంపెనీ సుమన్ చపాలర్ ,రవీందర్ రెడ్డి, డాక్టర్ సిబ్బంది నర్సింహా, రాములు, గోపాలమిత్రి సిబ్బంది వినోద్ బాబు, రాములు ,రామకృష్ణ, నవీన్, సాదిక్ రైతులు శ్రీదర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, వెంకటయ్య, మల్లయ్య, నరసింహ, జంగయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి మార్చి11,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన తిక్కల పద్మమ్మ అనారోగ్యంతో మృతి చెందాడంతో ఆమే కుటుంబ నిరుపేద వారు కావడంతో గ్రామస్థులు సందర్భంచి ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి 3వేల రూపాయలు, జర్నలిస్ట్ నాయకులు శంకర్ , రూ. 2వేల ఐక్యత ఫౌండేషన్ ఆధ్వరంలో నరేందర్ గౌడ్ 5వేల రూపాయలు, ఉప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో 3వేల రూపాయలను ఉప సర్పంచ్ నరేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తిరుమని విష్ణు గౌడ్, ఎడ్ల చెన్నయ్య, మార్చ మల్లయ్య, భూపాల్, శ్రీను, చెన్నయ్య, మార్చి దశరథం, కుమార్, పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, మార్చి11, ప్రభాతవార్త:**
హైదరాబాద్ శివారులోని బాలాపూర్ ప్రాంతానికి చెందిన పవన్‌ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజెపి సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలానికి చెందిన పవన్ కుటుంబసభ్యులు గత కొంతకాలంగా బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నారు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు పవన్‌ను దారుణంగా హత్య చేయడంతో ఆచారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం నగదు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పవన్‌ను చంపిన వ్యక్తులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆచారి కోరారు.

### గ్రామపంచాయితీ సిబ్బందికి వెంటనే జీతాలు ఇవ్వాలి : ఉపసర్పంచ్



గ్రామపంచాయితీ కార్మికులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న ఉపసర్పంచ్ జగన్

**యాచారం, మార్చి 11 ప్రభాతవార్త**
ఊరంతా శుద్ధి చేసి గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడే పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ కావలి జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలను సైతం ప్రతి నెలా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు వచ్చే జీతాలు సరిపోక పారిశుద్య కార్మికులు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పారిశుద్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు రెగ్యులర్‌ను చేయాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా 2వ తేదీన జీతాలు ఇవ్వాలని, కార్మికులకు కనీస వేతనం పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శేఖర్‌రెడ్డి

**యాచారం, మార్చి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన చిప్ప కృష్ణ అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఏ ఒక్క కుటుంబానికి భాద వచ్చినా అండగా ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజే సిన శేఖర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికంటి రాందాస్, ముచ్చర్ల వెంకటరమణ, కొంగరి భిక్షపతి, పంది సుధాకర్, గుణమోని రాఘవేందర్, నాగరాజు, సామ బాలరాజు పాల్గొన్నారు.

# టీడీపికి ప్రజలలో తరగని ఆదరణ

**-అసెంబ్లీ కోఆర్డినేటర్ యాదిలాల్**



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న టిడిపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ యాదిలాల్

**ఆమనగల్లు, మార్చి11, ప్రభాతవార్త:**
బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా స్థాపించిన తెలుగు దేశంపార్టీకి తెలంగాణ రాష్ట్రంలో నేటికి తరగని ఆదరణ ఉందని కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది అండేకర్ యాదిలాల్ అన్నారు. పట్టణాలతోపాటు పల్లెలు, గ్రామాలలో పార్టీ క్యాడర్‌లు నిబద్ధతతో టిడీపి సిద్ధాంతాలు, ఆశయాలకనుగుణంగా పనిచేస్తున్నారని, క్యాడర్ కృషితో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు మండల కేంద్రంలో శనివారం యాదిలాల్ స్థానిక టీడీపి సీనియర్ నాయకులు కండె సత్యం, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంగలి శ్రీధర్, కాలె మల్లయ్యలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడిపి పట్ల ప్రజలలో ప్రగాఢమైన విశ్వాసం కల్గి ఉందని, రానున్న సాధారణ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో టిడీపి పార్టీ పాత్ర కీలకంగా మారనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోయిందని, ముఖ్యంగా హైదరాబాద్ నగర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, టీడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయడుకు దక్కుతుందన్నారు. మహానగరంలో ఐటీ వేలూనుకున్నదంటే అది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిఅమలు చేసిన విజన్ 2020 పుణ్యమేనని కొనియాడారు. చంద్రబాబునాయుడు చేసిన ప్రగతిని ప్రజలు మరచిపోలేదని, ప్రతి గ్రామంలో నేటికీ టిడీపి బలంగా ఉండడానికి టిడీపీ సిద్ధాంతాలు, బాబు చేసిన సమర్థవంతమైన పాలనే కారణమని యాదిలాల్ కొనియాడారు. టిడీపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందని యాదిలాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపి మండల సీనియర్ నాయకులు కొప్పు యాదయ్య, కండె భాస్కర్, అర్థం నర్సింహ్మాలు, ఎన్‌టి పంచాక్షరి, గుండ్రాతి కుమార్‌గౌడ్, గాజుల వెంకటరత్నం, పూసలి వెంకటేశ్, నరసింహ్మా, జగన్, జంగయ్యగౌడ్, వెంకటస్వామిగౌడ్, పరమేశ్, ఎన్. శ్రీనాథ్, హేమ్లనాయక్, మహేందర్, ఈదమయ్య, వెంకటేశ్‌గౌడ్, తల్లోజు మణికంఠ, కాల శివ, తోట నరేశ్‌యాదవ్, రమేశ్, అనిల్‌గౌడ్ ఉన్నారు.

**నేడు టిడిపి కార్యాలయం ప్రారంభం....**
ఆమనగల్లు మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు టిడిపి కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదిలాల్ అన్నారు. ఉదయం 7గం.45ని,లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# తగ్గేదేలే...దేనికైనారెడీ

## -న్యాయ పోరాటానికి సిద్ధమైన అంతిరెడ్డిగూడ గ్రామస్థులు - సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు బిక్షాటన చేసిన వైనం



బిక్షాటన చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు డబ్బులు అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ మార్చి11,ప్రభాతవార్త :**
నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతికి ఎన్నికలు జరిపే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని, జోలె పట్టుకొని గడపగడపకు బిక్షాటన చేసి సుప్రీం కోర్టుకు వెళ్తామని శనివారం అంతిరెడ్డిగూడ, జంగోని గూడ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు హనుమాన్ దేవాలయం సాక్షిగా శపథం చేసి ఇల్లులు తిరిగి బిక్షాటన చేశారు. ఎంపిటిసి -3 దేపల్లే కుమార్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు, రెండు గ్రామాల ఆధ్వర్యంలో అంతిరెడ్డి గూడ, జంగోనిగూడ, అయ్యప్ప కాలనీలో ప్ల కార్డులు పట్టుకొని బిక్షాటన చేశారు. అయ్యప్ప దేవాలయం సమీపంలో బిక్షాటన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తన వంతుగా రూ. 25వేలు ఉడతభక్తిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధర్మం మీ వైపు ఉందని, మీరు తప్పక విజయం సాధిస్తారని ఆశీర్వదించారు. అధికార బలంతో ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న బీఆర్ఎస్ పతనం అంతిరెడ్డిగూడ నుండే మొదలవుతుందన్నారు. ఈ బిక్షాటనలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్, యాదయ్య గౌడ్, నందిగామ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగ రజినీకాంత్ యాదవ్, అంతిరెడ్డి గూడ, జంగోనిగూడ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మంగళారం గ్రామ సమస్యలు పట్టించుకోని సర్పంచ్

### -సొంత డబ్బుతో మోరం వేయించిన యువ నాయకులు

**మొయినాబాద్, మార్చ్ 11, ప్రభాతవార్త :**
చిన్నమంగళారం గ్రామ సర్పంచ్ రోడ్డు సమస్యలను పట్టించుకోకపోవడంతో గ్రామంలోని యువ నాయకులంతా కలిసి వారు సోంత డబ్బులతో చందాలు వేసుకోని గ్రామంలో మోరం మట్టితో రోడ్డు బాగు చేసుకున్నారు. మొయినాబాద్ మండలంలోని చిన్న మంగళారం గ్రామంలో ప్రదానంగా చిన్న మంగళారం గ్రామం నుండి మహారాజ్ పేట్ కు వెళ్ళే మార్గం మధ్యలో మూసి వాగు దాటలేక వాగు పరిసర ప్రాంతాల్లో రోడ్డు దుస్థితి అద్వానంగా మారింది. దాంతో ప్రజలు పక్క గ్రామాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నా గ్రామ సర్పంచ్ సుకన్య హరిశంకర్ గౌడ్ మాత్రం చీమ కుట్టినట్లు కూడ స్పందించలేదు. దినితో శనివారం గ్రామ యువ నాయకులు కలిసి మోరం మట్టితో మూసివాగు పరిసర ప్రాంతాల్లో రోడ్డు బాగుచేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న మంగళారం గ్రామ సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ అభివృద్ధి కోసం ఈ గ్రామానికి వచ్చాను, సర్పంచ్ అయిన తరువాత గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని, అభివృద్ధి చేయడానికే ఎన్నికల్లో పోటి చేస్తున్నానని అన్నారు. ఆయన మాటలు నమ్మి గ్రామస్థులు ఓట్లు వేసి గెలిపించిన తరువాత గ్రామ సమస్యలు కళ్లముందు కనిపిస్తున్నా కంటిల్లో నలుసులా తీసివేసి ఆయన ఆదాయ పనులు మాత్రమే చుసుకుంటున్నాడని ఆరోపించారు., పోరుగు ఊరిదారులు గోతులుగా ఏర్పడి, గ్రామ ప్రజలు ప్రయాణం అస్థవ్యస్థంగా ఉన్నా కనీసం అటువైపు తోంగి చుడడం లేదని గ్రామంలోని యువత కోంత మంది కలిసి సోంత డుబ్బులతో మట్టిరోడ్డు వేస్తున్నామని తెలిపారు. పలుమార్లు మూసి వంతేనకు నిధులు మంజూరు అయినా అధికారులు మాత్రం పేరుకు మాత్రమే పనులు ప్రారంభించినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కనీస రాక పోకలకు కూడ సౌకర్యం కల్పించకుండా గ్రామ సర్పంచ్ ఎంచేస్తున్నారని ప్రశ్నించారు, మావంతుగా గ్రామం పట్ల మాకు ఉన్న చిత్తశుద్దితో కనీస సామాజిక బాధ్యతతో శంకర్ పల్లి, గచ్చిబౌలి వెళ్లేందుకు దారికి కావాల్సి న మోరం మట్టితో తెచ్చి రోడ్డు పోసి, డ్రోజర్‌తో లెవల్‌చేయించామని తెలిపారు, సర్పంచ్ నిర్లక్ష్యపు వైకరితో మేమంతా ఈ కార్యాక్రమానికి యువకులమంతా కలిసి పునుకున్నామని తెలపారు.



## మదనపల్లి గ్రామంలో హత్ సే హాత్ జోడో



మదన్‌పల్లి హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న కాం గ్రెస్ నాయకులు

**బొంరాస్‌పేట్, మార్చి 11ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం మండల పరిధిలోని మదనపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తుందో అలాగే బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు జి. నిర్స ములుగౌడ్, వెంకట్రాములుగౌడ్, రాజేష్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, భీమయ్య గౌడ్, మల్లేష్ ,రాములు, సర్పంచ్ నర్సి ములు, వెంకటేశం, ఉపసర్పంచ్ యాదయ్య, ఎంజరాజు, కే. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కళ్యాణలక్ష్మి

**ములుగు, మార్చి 11 (ప్రభాతవార్త):**
పేద బడుగు బలహీన వర్గాల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు అందు తున్నాయని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన ములుగుకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను డిసిసిబి చైర్మన్ అంజిరెడ్డి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రవీణ్, వార్డు సభ్యులు నగేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, లబ్ధిదారులు అనురాధ, కనక లక్ష్మి, స్వప్న, జనత్‌బేగం, భవాని, సౌజన్య, హేమలత, నరేందర్‌రెడ్డి, యాదయ్య, ముత్యాలు, నర్సింలు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్రీనివాస్‌గౌడ్

**పటాన్‌చెరు, మార్చి11 ప్రభాతవార్త:**
పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామంలో ఎస్‌సీఆర్‌పీఎస్ యూత్ వారు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టౌర్నమెంట్‌ను శనివారం ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెంటయ్య, మాజీ సర్పంచి శివానందం, గ్రామ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు స్వామిగౌడ్, వార్డు సభ్యులు సుభాష్‌రెడ్డి, వెంకట్, అమీర్, నాయకులు మహేష్ యాదవ్, ఎన్. సత్యనారాయణ, కుమార్, హమీద్, నర్సింలు, దినేష్, వెంకట్, రాజు, నవీన్, ఎల్లయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి : సీపీ

**-అట్టహాసంగా ఏయూ వార్షికోత్సవం**

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:**
ప్రతివిద్యార్థి లక్ష్యసాధనకు కృషి చేసినప్పుడే విజయాలు సాధించవచ్చని రాచకొండ పోలీస్ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండల వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సినర్జీ 2K23 కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు కళలు కని వాటిని సాకారం చేసుకోవడానికి ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని ఈక్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని జయించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సోషల్ మీడియా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీపీ సూచించారు, విద్యార్థులు మారుతున్న సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా నైపుణ్యతను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యతను పెంపొందించడంలో అధ్యాపకులు, యాజమాన్య ం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అంతకుముందు వర్సిటీ ఉపకులపతి ఎస్. రామచంద్రం వార్షి క నివేదికను సమర్పించిన సందర్భంగా వీసీ మాట్లాడుతూ 1,500 మంది వివిధ రంగాలలో ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. క్యాంపస్ ఎంపికల కోసం యూనివర్సిటీకి రావడానికి పోటీ పడుతున్నాయని, అధ్యాపకుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఏయూ సీఈఓ ఎస్. నీలిమ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యతను పెంపొందించడానికి యాజమాన్యం, అధ్యాపకుల బృందం కృషి ఎంతో ఉందని, ప్లేస్‌మెంట్ కోసం వివిధ కంపెనీల చుట్టూ తిరిగిన దశ నుంచి యూనివర్సిటీకి ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలు వరుస కడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా సీపీ డిఎస్. చౌహాన్‌ను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. సినర్జీలో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో డీన్లు డాక్టర్ జి. విష్ణుమూర్తి, డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ వసుధభక్షి, డాక్టర్ వి. శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు, డాక్టర్ వెంకటరమణ, ప్రిన్సిపాల్ రఫత్‌రజియా, కార్యక్రమ కన్వీనర్ కె. శ్రీనివాస్ చలపతి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీ వార్షికోత్సవంలో మాట్లాడి విద్యార్థులకు ధృవపత్రాలు అందజేస్తున్న రాచకొండ సీపీ డిఎస్. చౌహాన్

## ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ



మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా వచ్చిన ఆర్ధిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, మార్చి11, ప్రభాతవార్తః**
ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గోదుమకుంట గ్రామంలో ఈ మద్య కాలంలో చనిపోయిన యమ్మ సత్తయ్య, చీర ముత్తమ్మ కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తన సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండగా నిలబడుతానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వంగేటి పర్వంత్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చీర క్రిష్ణ కరుమ, నాయకులు పుట్ట రమేష్‌గౌడ్, చీర మహేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

**-బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు డిమాండ్**



బిఆర్ఎస్ నాయకులు ఆందోళన

**కోట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త :**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై అనుచిత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బంట్వారం మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్సీ కవిత పై అ ఎచిత వ్యాఖ్యలు చేసి ఆమె ఎ కించ పరిచే విధంగా మాట్లాడి యావత్ మహిళల ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా మాట్లాడిన బండి సంజయ్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన ఎ ఎంపీ పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి నాయకుల పైన ఈడి, సిబిఐ, లా పేరిట దాడులు చేస్తున్నారని వారు మండి పడ్డారు. అలాగే 2024లో బిజెపి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం దగ్గరలోనే ఉందన్నారు. బిజెపి నాయకులకు గుణపాఠం తెలంగాణ రాష్ట్రం ండే మొదలవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంట్వారం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, మండల బిఆర్ఎస్ రైతుబంధు అధ్యక్షులు ఖాజా, మండల సహకార వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, మాల సోమవారం సర్పంచ్ నరసింహారెడ్డి బంట్వారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## బుచ్చమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: తాండ్ర రవీందర్



బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్

**యాచారం, మార్చి 9 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలోని 10వ వార్డుకు చెందిన తొట్ట బుచ్చమ్మ ఇళ్లు ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ శనివారం భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదిత కుటుంబాన్ని ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు కూడా సందర్శించాలన్నారు. ఇంట్లోని టివి, కూలర్, ఫ్రిజ్, గ్యాస్ సిలిండర్, సామాగ్రి, బట్టలు పూర్తిగా కాలిపోయి సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్ట ం సంభవించిందన్నారు. అధికారులు, ప్రభుత్వం జరిగిన నష్టాన్ని అంచనా వేసి భాదిత కుటుంబానికి పరిహారంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందజేసి ఆదుకోవాలన్నారు. గతంలో గ్రామంలో ఈదురు గాలులకు పలు ఇళ్లులు కూలిపోతే ప్రభుత్వం ఇప ్ప టి వరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం ఒక్కటి ఇచ్చి దాని స్థానంలో మిగిలిన సబ్సిడీలు, రాయితీలను తొలగించేసిందన్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు సత్యం, గ్రామ ప్రజలు ఉన్నారు.

## గీత కార్మికుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



అవుశాపూర్‌లో ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు అశోక్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల సహాయం చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తూ ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు బబ్బూరి అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులకు వైయస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ కావేరితో కలిసి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వృత్తినే ఆధారంగా చేసుకుని జీవనం గడుపుతున్న గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అన్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ కావేరి, వార్డు సభ్యులు కె. మల్లేశ్, రవినాయక్, గ్రామ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కె. వెంకటేశ్, జి. వేంకటేశ్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్య జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతా బిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదా నంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## మోత్కుపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచు పి. పాండురంగారెడ్డి

**కోట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త**

కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ క్రింద మంజురైన నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించి సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచు పి .పాండు రంగారెడ్డి అన్నారు. శనివారం నాడు అయన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి అయన మాట్లాడారు. గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి కాలనీలో సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజి, వంటి పనులు చేయడం జరిగిందని అదే విధంగా గ్రామంలో పరిశుభ్రంగా ఉండే విధంగా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటునామని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉప సర్పంచు సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు,

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి టిఆర్ఆర్ ఆర్థిక సహాయం

**చౌడపూర్ మార్చి11,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని భజ్య నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇస్లావత్ జన్యా నాయక్ మరణించిన విషయం తెలుసుకొని పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడినడ అందుబాటులో లేకున్నా..స్థానిక నాయకులచే బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివ రాం నాయక్, ఎంపిటిసి సంగీత, చత్ర్య నాయక్, మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవుని పడకల్‌లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**తలకొండపల్లి మార్చి11,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శనివారం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. 17వ జిల్లా స్థాయి, బాలురు, బాలికల వాలీబాల్ పోటీలను పిఈటి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలను ఆలయ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేవుని పడకల గ్రామంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులు ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఆటలు ముగించుకోవాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తిరుపతి, మాజీ ఎంపిటిసి కృష్ణ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల నిరసన



**పరిగి మార్చి11,ప్రభాతవార్త :**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం పరిగి నియోజకవర్గంలో బండి సంజయ్ దిష్టిబోమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో బండి సంజయ్‌పై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరవింద్, పాక్స్ వైస్ చైర్మన్ భాస్కర్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, టౌన్ ప్రెసిడెంట్ సంతోష్, కౌన్సిలర్లు నాగేశ్వర్ ,ము నీర్, అర్చన రవి కుమార్ ,ఎంపిటిల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటరామి రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ హాజీ పటేల్, మాజీ డిప్యూటీ సర్పంచ్ బషీర్, నజీర్, అన్వర్, మహేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మదర్సా దారుల్ ఉలుం సాలన జల్సా



జల్సా కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తున్న సయ్యద్ ఖలీల్

**ఆమనగల్లు, మార్చి11, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం జష్ నే దస్తార్ బంది వతక్సిమే సనద్ అజీమ్ వ షాన్ జల్సా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక మదర్సా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో కార్యక్రమానికి అధ్యక్షతన నిర్వహించి కొనసాగుతుందన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో విలేకరులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ జల్సా వేడుకల సంధర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, వేడుకలకు అల్ హాజ్ సయ్యద్ రహుఫ్ అలీ ఖాద్రీ ముల్తాని సాహెబ్ సదర్ మదర్సా దారుల్ ఉలూం అరేబియా, కౌరంపేట్ అల్ హాజ్ మహ్మమద్ తస్లీం అన్సారీఖాద్రీ, సాహెబ్‌నాయబ్, సదర్ మదర్సాదారుల్ ఉలూం అరేబియా హాజరౌతున్నట్లు ఆయన వివరించారు. కావున అన్ని మండలాల మైనార్టీ వర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఖలీల్ కోరారు. కార్యక్రమంలో రఫీక్, అబ్బు, హనీఫ్, అలీమ్, అజీమ్, జహీర్, హఫీజ్, ఫిరోజ్, జహంగీర్, అప్సర్ ఉన్నారు.

## స్నేహితుడిపై దాడి చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష

**శంకర్‌పల్లి, మార్చి 11, ప్రభాతవార్త :**

స్నేహితుడిపై దాడి చేసిన వ్యక్తికి చేవెళ్ల కోర్టు జైలు శిక్ష విధించిందని శంకర్‌పల్లి సీఐ మహేష్‌గౌడ్ తెలిపారు. సీఐ మాట్లాడుతూ.... పట్టణానికి చెందిన అమిత్ పాండే 2016 సంవత్సరంలో తన స్నేహితుడు సూర్య నారాయణ రావుని కట్టేతో కొట్టగా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా అప్పటి ఎస్సై రామేశ్వర్‌రెడ్డి అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని తెల్పగా, శనివారం అతనిపై ఐదేళ్ల జైలు శిక్ష రూ.50వేలు జరిమానా విధించిందని తెలిపారు.

# వీర్లపల్లి జోడో యాత్రపై మాణిక్ రావు ఠాక్రే కితాబు...

జోడో యాత్ర ప్రొఫైల్‌ను ఠాక్రేకు అందజేసిన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్



మాణిక్ రావు ఠాక్రేకు జోడో యాత్ర వివరాలను అందిస్తున్న ఆశోక్

**షాద్‌నగర్, మార్చి 11, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రను షాద్‌నగర్ నియోజకవర్గంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కు సంబంధించి గత నెల రోజులుగా చేపట్టిన వివిధ కార్యక్రమాల వివరాల ప్రొఫైల్‌ను శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్‌రావు ఠాక్రేకు ప్రత్యేకంగా అందజేశారు. శనివారం గాంధీ భవన్‌లో తెలంగాణ సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ రావు ఠాక్రేను నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్ పూల బొకేను అందజేసి శాలువతో సన్మానించారు. వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన హాత్ సే హాత్ జోడోయాత్ర ప్రొఫైల్‌ను చూసిన మాణిక్ రావు ఠాక్రే శభాష్ వీర్లపల్లి శంకర్ అంటూ కితాబు ఇచ్చారని ఆశోక్ స్థానిక మీడియాకు తెలిజేశారు. అదేవిధంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో మాణిక్ రావు ఠాక్రే మాట్లాడుతూ.. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్రంలో షాద్‌నగర్ నియోజకవర్గం ముందంజలో ఉందని అన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గంలో మరింత ఉత్సహంగా జోడో యాత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలనని ఆయన సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాంకుమార్, మనోహార్, రాధాకృష్ణ, హాలీం, దీక్షిత్‌రెడ్డి, బాలు, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుల వ్యవహారంలో దాడులు

-ఇరువర్గాల అనుచరులతో అట్టుడికిన వైనం
- తుపాకీ నీడన చెగూరు పరిసరాలు



సరొత్తం రెడ్డి ఇంటి వద్ద పోలీసులు



పరిసర ప్రాంతంలో ఉన్న ఓవర్గం అనుచరులు

**నందిగామ మార్చి11,ప్రభాతవార్త :**

ఇరువురు స్నేహితుల మధ్య డబ్బుల వ్యవహారం చిలికి చినికి గాలి వానలా మారి ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. నందిగామ మండలం చెగూరుకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి చెరుకు సరోత్తం రెడ్డి ఆయన మిత్రుడు కంచి సురేంద్రనాథ్ మధ్య డబ్బుల వ్యవహారంలో తలెత్తిన వివాదం శనివారం ఉద్రిక్త పరిస్థితికి దారితీసి భయాందోళన వాతావరణాన్ని సృష్టించింది. డబ్బులు చెల్లించేదాక ఇంట్లో నుండి వెళ్లే ప్రసక్తే లేదని సురేంద్రనాథ్ అనుచరులు గత వారం రోజుల నుండి ఇంటి పరిసరాల్లో తిష్టివేశారు. ఈ వ్యవహారంపై యజమాని చెరుకు సరోత్తం రెడ్డి నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇరువురు స్నేహితులు కలిసి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవాలని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య సర్ది చెప్పారు. ఇవేమి పట్టించుకోకుండా శనివారం ఉదయం సరోత్తం రెడ్డికి సంబంధించిన అనుచరులు మరో పక్క సురేంద్రనాథ్ అనుచరులు చెగూరులో సంచరించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య నేతృత్వంలో షాద్‌నగర్ ఎస్ఐ విజయ్ తమ పోలీసు బలగాలను మోహరించి ఇరువర్గాలను చెదరగోట్టారు. ఈ వ్యవహారంలో సరేంద్రనాథ్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై గ్రామంలో పరిసర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామ పరిసరాలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పేదలు సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, మార్చి11, ప్రభాతవార్త:**

నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని హంసవ్వకు 11 వేలు, కుమార్‌కి 37,500 వేల రూపాయలు మంజూరు అయింది. చైర్మన్ చంద్రారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శనివారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కొండంత అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు. అనారోగ్యం కారణంగా బాధపడుతూ మెరుగైన వైద్య సేవలను పొందుతున్నారని పేదలకు సీఎం సహాయం వరంలాంటిదన్నారు. ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, పేద ప్రజలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని. పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. అనారోగ్యం కారణాలతో ఎవరైన ఇబ్బందులు పడితే నా శాయశక్తులా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నిమ్మల శ్రీను, శ్రీకాంత్ యాదవ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి : మధుసూదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

**యాచారం, మార్చి 9 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న నిర్వహించే ఢిల్లీలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఈ ర్యాలీని చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం కోసం ఈ నెల 16న మండల కేంద్రంలో జీపు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. మంచాల, ఇబ్రహీంపట్నం, యంజల్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో జీపుయాత్ర నిర్వహించి 21న ఇబ్రహీంపట్నంలో ముగుస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తూ పేదల జీవితాలను మరింత దిగజార్చుతుందన్నారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తుందన్నారు. గత సంవత్సరం రూ. 90 వేల కోట్ల బడ్జెట్ ఉంటే ఈ సంవత్సరం కేవలం రూ. 60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులు తెచ్చి పేదలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేస్తుందన్నారు. నూతన వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం కోసం ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు తావునాయక్, సీఐటియు మండల నాయకులు చందునాయక్, ధర్మన్నగూడ సర్పంచ్ బాషయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఐలయ్య, వ్యకాస మండల నాయకులు రాములు, జంగయ్య, ఫౌల్, జంగయ్య, జంగారెడ్డి, సంజీవ, కోటయ్య, గోవర్ధన్, వెంకటేష్; శోభ, మొగిలయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఖబడ్దార్ !

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్**

**పెద్దేముల్, మార్చి 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, భారత జాగృతి అధ్యక్షురాలు ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితపై లేనిపోని ఆరోపణలు చేసిన బిజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఖబర్ధార్ అని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ హెచ్చరించారు. కల్వకుంట్ల కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవితను మహిళ అని చూడకుండా బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి నాయకులకు కాలం చెల్లిందని, రాబోయే రోజులలో కేంద్రంలో బిజెపిని గద్దెదింపడం ఖాయమని జోస్యంచెప్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను అణగదొక్కెందుకు బిజెపి ప్రయత్నిస్తుందని, అందుకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కల్వకుంట్ల కవితకు బేషరతుగా బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని, లేనిచో గ్రామాలలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి సి. రంగయ్య, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, కార్యదర్శి వెంకట్, ఉపాధ్యాక్షులు శేఖర్, సీనియర్ నాయకులు రాములు, ఎల్లప్ప, పురుషప్ప, రాంచెంద్రి, నర్సిములు, వెంకటయ్య. యువకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్‌లో బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

## సిసి రోడ్డు పనుల పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్, మార్చి 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బురాన్‌పూర్, మదనలపల్లి తండా, సూర్యానాయక తండాలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ నాయకులు దేశ్యా నాయక్, మండల వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు పరిశీలించారు. శనివారం ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అద్వర్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు ఎమ్మెల్యే ఆద్వర్యంలో సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. గతంలో పాలించిన నాయకులు ఏనాడు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదని అలాంటిది ప్రస్తుత ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతు అభివృద్దిలో ముందుకు సాగుతున్నాయన్నారు.

## చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



సీఐకు ఫిర్యాదు చేస్తున్న ఖాజీ, మైనార్టీ నాయకులు

**కొడంగల్, మార్చి 11ప్రభాతవార్త**

ప్రభుత్వం తరపున ఎన్నికైన తనను కాదని ఎలాంటి అర్హతలు లేకుండా పెళ్ళిళ్ళు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఖాజీతో పాటు మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కొడంగల్ మండలంలో ఖాజీ (ముస్లీంల పెళ్ళిళ్ళు చేసే గురువు)గా ప్రభుత్వ తరపున ఎన్నికైన తనను కాదని అక్రమంగా అర్హతలు లేని తాండూర్ పట్టనానికి చెందిన మోలాన ఎండీ షబ్బీర్‌తో పాటు మండలానికి చెందిన శంషుద్దీన్, లయక్ అలీలు పెళ్ళిళ్ళు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదీతో పాటు మైనార్టీ నాయకులు సీఐ శంకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తాను ప్రభుత్వం తరపున అర్హత గల ఖాజీగా నియమింపబడ్డానని, తగిన అర్హత నియామకపు పత్రాలు కలిగి ఉన్నానని ఆయన తెలిపాడు. కావున చట్ట విరుద్ధమైన పనులు చేస్తున్న ముగ్గురిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం. గౌసన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో



బోయపల్లి తండాలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న కాం గ్రెస్ నాయకులు

**కొడంగల్, మార్చి 11ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం మండల పరిధిలోని బొనమ్మతండా, భీమిలి తండా, బోయపల్లి తండాల్లో టీపీసీసీ సభ్యులు ఎండీ. యూసుఫ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్‌రెడ్డి, ఆసీఫ్‌ఖాన్, తార్యానాయక్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, సీనీయర్ నాయకులు అంబయ్యగౌడ్ తదితరులు మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహోల్‌గాంధీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటప్ప, బాబా భాయ్, భీమ్సి నాయక్, ఫేమ్లి భాయా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఈ శ్రమ్ కార్డుల పంపిణీ



అవుశాపూర్‌లో వైయస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:**

పేద ప్రజల సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్, ఈ శ్రమ్ వంటి పథకాలను అందిస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో శనివారం వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ప్రజలకు ఉపయోగపడే పథకాల గుర్తింపు కార్డులను తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో లామినేషన్ చేసి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ శ్రమ్ ద్వారా ఆకస్మాత్తుగా మృత్యువాత పడితే రెండు లక్షల రూపాయలు, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్య సదుపాయం ఉచితంగా అందిస్తారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 28 రాష్ట్రాల్లో కోట్లాదిమందికీ ఆయుష్మాన్ భారత్ ద్వారా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు సర్పంచ్ ఏనుగు కావేరి, వార్డు సభ్యుడు రవినాయక్, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, గడీల వెంకటేష్, కాసుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు సన్మానాలు



ఘట్‌కేసర్ సిహెచ్‌సీలో వైద్యులను సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్, కౌన్సిలర్ వసంతగౌడ్

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:**

ఆసుపత్రులకు వచ్చే రోగులకు మహిళా వైద్యులు, సిబ్బంది అందిస్తున్న మరువలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పావనియాదవ్, స్థానిక కౌన్సిలర్ బండారి వసంతలు మహిళా వైద్యురాళ్లను, నర్సులను శాలువాలతో సన్మానించి పూలమొక్కలను అందజేశారు. కోవిడ్ విపత్కర సమయంలో వైద్యులు, నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా రోగులకు చికిత్స అందించారని ఆమె అభినందించారు. వైద్య రంగంలో మహిళా వైద్యులు ఎక్కువగా రాణిస్తూ రోగులకు మెరుగైన సేవలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు శారద, మాలతీ, రజిని, హెడ్‌నర్సులు శమంతకమణి, జానకీ, వసంత, నర్సులు కుమారీ అనిత, కుమారీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బషీరాబాద్, మార్చి11, ప్రభాతవార్త:** యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్ ఎలాంటి అనుమతులు లేకుండా శనివారం సాయంత్రం బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామం వద్ద ఇసుక తరలిస్తుండగా బషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేయగా డ్రైవర్‌తో పాటుగ ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపారు.